

బివిఆర్ఐటి హైదరాబాద్ మహిళా కళాశాల ప్రాంగణంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు

## ఘనంగా పిజెఆర్ జన్మదినం

సైఫాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: ప్రముఖ ప్రజా నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎల్పి నేత పి.జనార్ధన్‌రెడ్డి జయంతి కార్యక్రమం శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టి-పిసిసి ప్రధాన కార్యదర్శి, పిజెఆర్ కుమార్తె పి.విజయారెడ్డి, కైరతాబాద్ డివిజన్ కార్పోరేటర్, కా ంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పిజెఆర్ చేసిన కృషిని వారు కొనియాడారు.





హైదరాబాద్ వార్త







## పతంగుల పండుగ

నగరంలో జోరుగా పతంగుల విక్రయాలు

వినియోగదారులతో

కళకళలాడుతున్న హోల్‌సేల్ దుకాణాలు

కుటీర పరిశ్రమలుగా పతంగుల అమ్మకాలు

పతంగుల సీజన్ ప్రారంభమైంది. నగరంలోని హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రెండు మూడు రోజులుగా హోల్‌సేల్ రిటైల్ దుకాణాల్లో కొత్తకొత్త వెరైటీ పతంగులతో కనువిందు చేస్తున్నాయి. పతంగులకు నిజాం నవాబు కాలం నుండే పాతబస్తీలో ఆదరణ ఉంది. ప్రస్తుతం కంప్యూటర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చి ఎన్నోరకాల కొత్తకొత్త వినోద కార్యక్రమాలు, గేమ్స్ అందుబాటులోకి వచ్చినా నేటికీ పతంగుల ఆటకు ఏమాత్రం వన్నెతగ్గలేదు. చిన్నా పెద్ద తేడాలేకుండా అందరూ ఎగురవేస్తూ వినోదం పొందుతారనడంలో సందేహం లేదు. జనవరి మాసంలో ఏబిల్డింగ్ లోగానీ,మైదానంలోగానీ ఎటు చూసినా పతంగులనే ఎగురవేస్తుంటారు. సెప్టెంబర్ నుండి జనవరి వరకు వీటి వ్యాపారం జోరుగా సాగుతుంటుంది. అందుకోసం ఇప్పటినుండే పదుల సంఖ్యలో కొత్తకొత్త వెరైటీలు మార్కెట్‌లోకి వచ్చేశాయి.

# కిక్కిరిసిపోతున్నాయి!

### ఊరెళ్లేందుకు.. ఉక్కిరిబిక్కిరి ● రైళ్లు, బస్సుల్లో సీట్ల కోసం పాట్లు





స్టేషన్లు ఫుల్ రష్

శివారుల్లో ఆర్టీసి ప్రత్యేక ఏర్పాట్లు..

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారికి అసౌకర్యం కలగకుండా శివార్లలో ఎల్బీనగర్, ఆరాంఘర్, ఉప్పల్ చౌరస్తాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యం తాత్కాలిక మరుగుదొడ్లను ఆర్టీసి ఏర్పాటు చేసింది.అలాగే ప్రయాణికుల రద్దీని పరిశీలించి ఎప్పటికప్పుడు బస్సులను సమకూర్చుతున్నారు.

ఉప్పల్ క్రాస్ రోడ్డు నుంచి భువనగిరి-యాదగిరిగుట్ట, మోత్కూర్, తొర్రూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులను నిలిపే స్థలాల్లో మార్పులు చేశారు. హన్మకొండ వైపు వెళ్లే బస్సులు యథావిధి స్థానంలో నిలుపుతారు. యాదగిరిగుట్ట, తొర్రూర్ బస్టాప్‌లను లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలోకి మార్చారు. ఒక్కో బస్టాప్ కోసం 300 మీటర్ల దూరం ఉండేవిధంగా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. మహాలక్ష్మీ పథకం నేపథ్యంలో మహిళల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి రెగ్యులర్, స్పెషల్ బస్సులన్నీ ఉప్పల్ క్రాస్ రోడ్డు నుంచే బయలుదేరుతున్నాయి.

హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త : నగరవాసులు సొంత ఊర్లకు తరలివెళ్తున్నారు. సంక్రాంతి పండగ సమీపిస్తుండటంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. రైళ్లూ, ఆర్టీసి బస్సులు ఫుల్ రష్‌తో కిక్కిరిసిపోతున్నాయి .సీట్ల కోసం పాట్లు పడుతున్నారు. ప్రత్యేక రైళ్లు, బస్సులు ప్రస్తుత రద్దీకి సరిపోవడం లేదు. దీంతో ఊరెళ్లేందుకు ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో జనాలు ఇసుక వేస్తే రాలనం తగా కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూబ్లీ బస్టాండ్ ప్రయాణికులతో నిండిపోయింది.సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టేషన్లలో పండగ ప్రయాణాల రద్దీ కనిపించింది. విద్యార్థులు సెలవులకు ఊళ్లకు వెళ్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషల్లో ఉత్తరాంధ్ర వైపు వెళ్లే రైళ్లు ఉదయం నుంచి రాత్రి వరకూ కిక్కిరిసాయి. ఆరీపీఎఫ్, జీఆర్పీ పోలీసులను రంగంలోకి దింపామని, బోగాల వద్ద తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకున్నామని సికింద్రాబాద్ స్టేషన్ మేనేజర్ రాజనర్సు తెలిపారు. ఎల్బీనగర్, ఉప్పల్, అరాంఘర్, కేపీహెచ్‌బీ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం రెగ్యులర్ బస్సులతో పాటు మరో 4,426 బస్సులను అదనంగా నడిపేందుకు ఆర్టీసి ప్రణాళికలను సిద్ధం చేసింది. 650 బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించారు. ఇప్పటికే అన్ని రెగ్యులర్ బస్సుల్లో రిజర్వేషన్లు భర్తీ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆర్టీసి ప్రత్యేకంగా నడిపే బస్సుల్లో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ మహిళలకు యథావిధిగా ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని ఆర్టీసి ఎండి సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం ఎంజీబీ ఎస్, జేబీఎస్ నుంచి సుమారు రెం డు లక్షల మంది స్వగ్రామాలకు వెళ్లారని సమాచారం.

## వాడివేడిగా కంటోన్మెంట్ పాలకమండలి సమావేశం

### అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన పాలక మండలి



కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్,రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశం శుక్రవారం వాడి వేడిగ సాగింది. బోర్డు ఏజెండాలలో ప్రతిపాధించిన కొన్ని అంశాలపై బోర్డు నసభ్యుడు జె.రామక్రిష్ణ అభ్యంతరాలు తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు కేంద్ర ప్రభుత్వం రక్షా మంత్రి ఉత్తమ అవార్డు లభించడంతో బోర్డు పాలక మండలి సంతోషం వ్యక్తం చేసింది. బోర్డు అధికారులు, సిబ్బంది పట్టుదలతో పనిచేయడం వల్ల రక్షణ శాఖ నుంచి ఉత్తమ అవార్డు రావడం,కంటోన్మెంట్‌కు పేరు ప్రఖ్యాతలు లభించాయన్నారు. కంటోన్మెంట్ బొల్లారం ఆసుపత్రిని మరింత మెరు గుపర్చేందుకు నిధులు విడుదలకు ఆమోదం తెలిపింది. అస్మత్ పేట్‌లో కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల ఇండ్ల నస్థలాల కెటాయింపుపై ఆమోదం తెలిపింది. దాంతో బోర్డు సభ్యుడు కొన్ని అంశాలపై మెళుకువలతో అభ్యం తరం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిని వాటికి పెనాల్టీ వేయాలని తీర్మాణిం చారు. అదే విధంగా సీట్ లైట్స్, చిన్నచిన్న రోడ్ల మరమ్మత్తులు, మౌళిక సదుపాయాలు, బొల్లారంలో పార్కుల నిర్మాణాలపై బోర్డు ఆమోదం తెలిపింది. అదే విధంగా బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నూతన భవన నిర్మాణాలకు బోర్డు అమోదం తెలిపింది. 23 సంవ త్సరాల నుంచి బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. కారుణ్య నియామకాలపై కూడా బోర్డు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, డిప్యూటీ సిఈఓలు అకాశ్, విజయ్ కుమార్ బాలన్ నాయర్, శానిటరీ సూపరింటెండెంట్ ఎం.దేవేందర్, రాజ్ కుమార్, ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్, ఫనికుమార్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నుమాయిష్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ స్టాల్ ప్రారంభం

అఫ్జల్‌గంజ్, జనవరి 12 ప్రభాతవార్త: ప్రతి ఒకరు అడవులు, పర్యావరణ ప్రాధాన్యత తెలుసుకుని ఆటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పిసిసిఎఫ్,హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్ అన్నారు. తెలంగాణ ఆటవీ శాఖ స్టాల్‌ను నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేశారు.ఈ స్టాల్‌ను ఆటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పిసిసిఎఫ్,హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్ ప్రారంభించారు.అడవుల ప్రాముఖ్యతను తెలుపుతూ ఆటవీశాఖ చేపట్టిన పనులను అందరికి అర్ధమయ్యే రీతిలో స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఎగ్జిబిషన్‌ను సందర్శించే పర్యాటకులు, పిల్లలు, పెద్దలు అడవులు ప్రాధాన్యతను తెలుసుకునే విధంగా డిస్‌ప్లే అటవీశాఖ ఏర్పాటు చేసింది. హస్తకళలు,ఔషద మొక్కల స్టాల్, ప్రత్యేకంగా పిల్లల కోసం మిని జూ కూడా ఏర్పాటైంది. పారెస్ట్ యుటిలైజేషన్ ఆఫీసర్ డి.వి.రెడ్డి ,ఆటవీశాఖ స్టాల్‌ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్(ఎస్ఎఫ్)సువర్ణ,ఛీఫ్ కన్జర్వేటర్ (ఆర్అండ్‌డి)పారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్, హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ సైదులు,డిఎఫ్ఓ ఎం.జోజి,సొసైటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

### కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్



బాలానగర్ జోన్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త: కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని అన్ని సర్కిళ్ళలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇటీవల కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూకట్‌పల్లి, కెపిహెచ్‌బికాలనీ, కుత్బుల్లాపూర్, గాజుల రామారం, అల్వాల్ సర్కిళ్ళలోని అన్ని ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల్ని దశలవారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు కనీస సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్లపై చెత్త, చెదారాలను వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి ప్రజలు సహకరించాలన్నారు. ప్రజా సమస్యల విషయంలో అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు నెలకొంటే సంబంధిత అధికారుల దృష్టికి కాని, తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ తెలిపారు.

## భారత సంస్కృతి ప్రాముఖ్యతను భావితరాలకు అందించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




డీపీఎస్ విద్యాసంస్థల చైర్మన్ మల్కాకొమురయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: భారత సంస్కృతి ప్రాముఖ్యతను భావితరాలకు అందించాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అక్షర వాగ్దేవి వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని దేశానికి, తల్లి,తండ్రులకు పేరుతీసుకొని రావాలని సూచించారు. అనంతరం గౌరవ అతిథులుగా హాజరైన రాష్ట్ర సంస్కృతి, భాష సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, ఐఆర్ఎస్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంతముఖ్యమో అంతే క్రమశిక్షణ కూడ ముఖ్యమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమురయ్య మంత్రి కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభతో పాటు ఎన్నో అవార్డులను కైవసం చేసుకున్నారని చెప్పారు. అన్ని విధాలుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కేటగిరీల హౌజ్ కెప్టెన్లకు రోలింగ్ ట్రోఫీలను, స్పోర్ట్స్‌లో జాతీయ, ఛాంపియన్‌లకు ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిద సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్షర వాగ్దేవి, ఆర్జీఆర్ సిద్దాంది, గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఫౌండర్ అండ్ వైస్ చైర్మన్ పిఎల్ శ్రీనివాస్, డెరెక్టర్ సుశీల్ కుమార్, డైరెక్టర్ నిఖిల్, కోషాదికారి మురళీ జనంపల్లి, శ్రీహరి, సీవోవో యశస్వీ, ప్రిన్సిపల్ వనజ, వైస్ ప్రిన్సిపల్ రచనా సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ టవర్ల రేడియో యూనిట్ల చోరీ ముఠా అరెస్టు

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: సెల్‌ఫోన్ టవర్ల సిగ్నళ్లను స్వీకరించే రిమోట్ రేడియో యూనిట్ల(ఆర్ఆర్‌యూ)ను చోరి చేసిన ముఠాను ఒ.యూ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 45 లక్షల విలువజేసే ఆర్ఆర్‌యూలను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు ఓ.యూ పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ బి.సాయిశ్రీ, ఏసీపీ సైదయ్య, ఇన్స్‌పెక్టర్ ఆంజనే యులుతో కలిసి వివరాలను వెల్లడించారు. మాణికేశ్వరీనగర్‌లోని సెల్ టవర్ నుంచి ఆర్ఆర్‌యూలు దొంగతనానికి గురయ్యాయని సంభందిత కంపెనీ వారు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన పోలీసులు వాటిని అమ్మేందుకు తీసుకొచ్చిన స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ హామీద్(33)ను అదుపులోకి తీసుకు న్నారు. మాణికేశ్వరీనగర్‌లో చోరీ చేసిన భుక్యా అకిల్(20) గుగులోత్ తరుణ్(22),గగులోత్ ప్రవీణ్ (24)లను అరెస్టు చేశారు. వారి నుంచి ఆర్ఆర్‌యూలను స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఇద్దరైన ఖాజా మోయినుద్దీన్, షాదాబ్‌లు పరారీలో ఉన్నారు. కాగా ప్రవీణ్ గతంలో టెక్నికల్ విభాగంలో పనిచేయడంతో ఆర్ఆర్ యూల క్రయవిక్రయాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉందన్నారు. తరుణ్, అఖిల్‌తలో కలిసి ఆర్ఆర్‌యూలను దొంగిలించి హామిద్ ద్వార ఢిల్లీలో విక్రయించేవారని చెప్పారు.ఢిల్లీ నుంచి ఇతర దేశాలకు వాటిని ఎగుమతి చేసేవారని వెల్లడించారు. కగా నిందితులు హైదరాబాద్, సైబరాబాద్, కరీం నగర్, సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ల పరిధిలో చోరీలకు పాల్పడ్డారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసీపీ సైదయ్య, ఇన్స్‌పెక్టర్ ఆంజనే యులు, దడీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు సీహెచ్.రవి,ఈశ్వర్, కానిస్టేబుళ్లు వెంకటేశ్, ప్రభాకర్, సతీష్‌లను డీసీపీ అభినందించారు.



వివరాలు మిగతా పేజీలో

విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉంది : బుర్రా వెంకటేశం

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఒయూ అధ్యాపక బృందం, చిత్రంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు

## బండ్లగూడ కార్పొరేషన్ మేయర్‌పై అవిశ్వాసం

### జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇచ్చిన కార్పొరేటర్లు ❒ మేయర్ పీఠంను ఆశిస్తున్న లతా ప్రేమ్‌గౌడ్



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్‌పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసును ఇస్తున్న 16మంది కార్పొరేటర్లు

నార్సింగి, జనవరి 12 ప్రబాతవార్త : రంగారెడ్డి జిల్లాలోని బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై 16.మంది కార్పోరేటర్లు శుక్రవారం కలెక్టర్ శశాంకకు అవిశ్వాస నోటీసును అందజేశారు. మేయర్ ఒంటెద్దు పోకడలు నచ్చక పోవడం వల్లనే ఆయనను దింపాలని అవిశ్వాస నోటీసులు అందజేశామని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాం, రాము, భూపాల్ గౌడ్, ప్రశాంత్ నాయక్, మాలతీ నాగరాజు, సంతోషి రాజిరెడ్డి, గౌషియా ఖాజా, లతా ప్రేమ్‌గౌడ్, అనితా వెంకటేష్ ముదిరాజ్, స్రవంతి నాగరాజు తదితరులు తెలిపారు. ఈ కార్పోరేషన్‌లో మొత్తం 22.మంది కార్పోరేటర్లు ఉండగా 16.మంది మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన జట్టులో ఉన్నారు. 6.గురు మేయర్ వైపు ఉన్నారు. బిజెపి, బిఆర్ఎస్,కాంగ్రెస్ మూడు పార్టీలకు చెందిన కార్పోరేటర్లు ఈ అవిశ్వాస నోటీసులు అందజేశారు. మెజారిటీ కార్పోరేటర్లు అవిశ్వాసం వైపు ఉండడంను గమనిస్తుంటే బల నిరూపణలో మేయర్ ఓటమి ఖాయంగా కనిపిస్తుంది. మూడేళ్ల పదవీ కాలం పూర్తవ్వగానే మేయర్‌ను దింపాలని కార్పోరేటర్లు పావులు కదిపారు. గోవా ట్రిప్పులు వేశారు. ఇలాంటి ప్రమాదాలను పసిగట్టే అప్పటి బిఆర్ఎస్ సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ చైర్మన్లు, మేయర్లపై 4.ఏళ్ల వరకు అవిశ్వాసం పెట్ట వద్దనే చట్టంను తీసుకు వచ్చింది. ఈ నెలాఖరుతో వారి 4.ఏళ్ల కాల పరిమితి పూర్తవుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో మున్సిపల్ చైర్మన్లు, మేయర్లపై కౌన్సిలర్లు, కార్పోరేటర్లు అవిశ్వాస ఆయుదంను వాడుకుంటున్నారు.

**అవిశ్వాసం పెట్టిన కార్పోరేటర్లును బుజ్జగిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

బండ్లగూడ కార్పోరేషన్ మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన కార్పోరేటర్లను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బుజ్జగిస్తున్నట్లు తెలిసింది. మెజారిటీ కార్పోరేటర్లు బిఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారని, ప్రస్తుతం ఉన్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని, కలెక్టర్‌కు ఇచ్చిన అవిశ్వాసం నోటీసును ఉపసంహారించుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే ఎంత చెప్పినా 16.మంది కార్పోరేటర్లు వినే పరి స్థితి కనిపించడం లేదు. బల నిరూపణ చేసి మేయర్‌ను దించి తీరుతామని పలువురు కార్పోరేటర్లు బాహాటంగానే పేర్కొంటున్నారు. నాలుగేళ్ల పాటు మేయర్‌గా ఉన్న మహేందర్‌గౌడ్ అందరూ కార్పోరేటర్లతో సఖ్యతను పెంచుకొని, పాలనపై పట్టు పెంచుకొని తన వర్గంను తయారు చేసుకోవడంలో విఫలమయ్యారు. 22.మంది లో కనీసం 12.మందిని తన వెంట ఉంచుకోలేక చతికిల పడ్డారు. అయనకు వ్యతిరేకంగా 16.మంది నోటీసులు ఇవ్వడంను గమనిస్తుంటే మేయర్ పట్ల ఎంత వ్యతిరేఖత ఉందో అర్ధం అవుతుంది.

**మేయర్ పీఠంను ఆశిస్తున్న లతా ప్రేమ్‌గౌడ్..** బల నిరూపణలో అవిశ్వాసంను నెగ్గించుకొని, మేయర్ పీఠంను దక్కించుకునేందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సామాజిక వర్గానికే చెందిన, ఆయన ప్రధాన అనుచరురాలు మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ పావులు కదుపుతున్నారు. ఇప్పటికే 16.మంది కార్పోరేటర్లతో క్యాంపు రాజకీయాలు చేయడం ప్రారంభించారు. అధికారులు బల నిరూపణ తేదీని ఇచ్చేంత వరకు క్యాంపులోనే ఉండి, నేరుగా బల నిరూపణ స్థలానికి 16.మంది కార్పోరేటర్లను తీసుకు వచ్చేందుకు కార్పోరేటర్ లతా ప్రేమ్‌గౌడ్ వ్యూహం పన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన మేయర్ మహేందర్‌గౌడ్..** ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి తనపై కార్పోరేటర్లు పెట్టిన అవిశ్వాస నోటీసును ఉపసంహారించేలా చేయాలని మేయర్ మహేందర్‌గౌడ్ వేడుకున్నట్లు తెలిసింది. ఏనాడు మేయర్ పదవిని సొంతానికి వాడుకోలేదని, మీ ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అన్ని పార్టీలకు చెందిన కార్పోరేటర్లకు సమానంగా నిధులు కేటాయించానని, ఈ గండం నుంచి ఎలాగైనా గట్టెక్కించాలని కోరినట్లు తెలిసింది.



శిల్పకళా వేదికలో తెలంగాణ పంజాబి సభ, మెహిఫిల్ ఇ సర్తాజ్ ఆధ్వర్యంలో లోహ్రి సంబరాలు జరుపుకుంటున్న పంజాబీలు



## పాటిగడ్డ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలును వారం రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలి

**అధికారులకు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని ఆదేశం**



మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలు ను సందర్శించిన ఎమ్మెల్యే తలసాని

బేగంపేట జనవరి 12,ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ పాటిగడ్డ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలులో మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేసి వారం రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలును వివిధ శాఖల అధికారులతో కల్సి సందర్శించారు. ఫంక్షన్ హాలులో లిఫ్ట్ ఏర్పాటు ,డ్రైనేజీ కనెక్షన్ పెండింగ్ ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకు రాగా వెంటనే డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని సంబంధిత శాఖాధికారులను తలసాని ఆదేశించారు. లిఫ్ట్ ఏర్పాటుకు కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్‌ల నిర్వహణ కోసం ప్రయివేటు ఫంక్షన్ హాల్సును ఆశ్రయించాల్సి వస్తుందని,అందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.ఆర్ధికంగా వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మేలు చేయాలనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్సు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరి, వాటర్‌వర్క్స్ డీజీఎం శశాంక్,జీహెచ్ఎంసీ డీఈ సంతోష్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ కృష్టోఫర్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్,జీహెచ్ఎంసీ ఏఈ తిరుమలేష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, విశాల్ సూధం,శేఖర్,ఆరీఫ్,వాహెద్,అఖిల్, మెయిన్,అక్బర్,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**మాధవరం కాంతారావు**



వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 12, ప్రభాతవార్త : సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు కొనియాడారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని వివేకానంద నగర్‌లో గల వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఆయన పుట్టినరోజును దేశ వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆయన జీవితం దేశ పునరుత్థానానికి అంకితం చేయబడింది జాతిని జాగృతం చేసిన వివేకానందుని బోధనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు.

## గ్రేటర్‌లో పిజెఆర్ సేవలు మరువలేనివి : కేంద్ర మాజీ మంత్రి సర్వే

కంటోన్మెంట్, జనవరి 12 ప్రభాతవార్త: గ్రేటర్‌లో బడుగు బలహీనవర్గాలకు ఎనలేని సేవలు అందించిన కార్మిక పక్షపాతి పి.జె.ఆర్. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ (దేవుడు) ఆధ్వర్యంలో శుక్రవారం పి.జనార్ధన్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ జె.బి.ఎస్,పిజెఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు జంపన ప్రతాప్ చేతుల పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.జె. ఆర్. అభిమాన సంఘం నేతలు ముప్పిడి గోపాల్, బొల్లు కిషన్, మర్రి అమరేందర్ రెడ్డి, ఆకుల నాగేశ్, బొట్టుప్రభాకర్, నందికంటి రవి, బల్వంత్ రెడ్డి, ఆర్.డి.నాగేశ్ యాదవ్, బాబురావు, మహేందర్, జీవకన్, వరదరాణి, బాల్‌రాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పట్ల పోలీసుల ప్రవర్తన మార్చుకోవాలి

**ఇండియన్ నేషనల్ యువజనపార్టీ అధ్యక్షులు క్రాంతికుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతికుమార్, కుమార్ యాదవ్

హైదరాబాద్, జనవరి 12,ప్రభాతవార్త: వృత్తిరీత్యా తమక్లైంట్‌లను కలవడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే న్యాయవాదుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారిని బెదిరిస్తూ అవమానలకు గురి చేస్తున్నారని ఇండియన్ నేషనల్ యువజన పార్టీ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది క్రాంతికుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు చర్యలను న్యాయవాదుల సమాజం ఎన్నడూ సహించబోదని ఈసందర్భంగా కొన్ని రోజుల క్రితం ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఓపోలీస్ స్టేషన్‌లో ఒక సివిల్ కేసు విషయంలో న్యాయవాదితో అసభ్య పదజాలం ఉపయోగించిన ఘటనను ఉదాహరించారు. ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, న్యాయవాదులంటే అంత చులకననా అని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి పోలీస స్టేషన్‌లోని అధికారులకు సూచలను చేసి పోలీస్‌స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో ఆయనతోపాటు న్యాయవాదులు కుమార్‌యాదవ్, హర్ష ,రాహుల్, కనకం, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



హెచ్ఎఫ్ నగర్‌లో సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద సమస్యలపై కార్పొరేటర్ సిఎన్ రెడ్డికి వినతీ పత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

యూసుఫ్‌గూడ, జనవరి 12, ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తగిన విధంగా కృషిచేస్తామని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమా నగర్ జోన్ కార్యాలయం వద్ద అమావాస్య సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తరపున ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారికి సమస్యలపై వినతీ పత్రం అందజేశారు. తమకు కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని ప్రమాద భీమా కల్పించాలని కోరారు. అనంతరం వారి డైరీని కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్‌డి అసద్, భవాని శంకర్, సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్‌డి హైమద్, వి.విఠల్, సయ్యద్ ఫారుక్, ముజీబ్, రహీమ్, రాజుగౌడ్, సింగారి యాదగిరి, సింగారి శ్రీను, సంఘమేష్, దశరథ్, రమేష్ నాయక్, ఎమ్‌డి ఎక్బాల్, మన్సూర్, జాఫర్ హుస్సేన్, నాగరాజు, జెపి జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాతలలో అగ్రగణ్యుడు స్వామి వివేకానంద

**ఆచార్య కొలకలూరి ఇనాక్**



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 12 ప్రభాతవార్త: నవభారత నిర్మాతలలో అగ్రగన్యుడు స్వామి వివేకానందుడని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, వేదహిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి సందర్భంగా కవిసమ్మేళనం, 'స్వామి వివేకానంద స్ఫూర్తి' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత కె.మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడారు. ఉప్పల ఫౌండేషన్ అధినేత ఉప్పల శ్రీనివాస్‌గుప్తమాట్లాడుతూ యువత తలచుకోవాలే కానీ అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేయగలరని చెప్పిన స్వామి వివేకానంద మాటలు నిజం చేయాలని కోరారు. అనంతరం అవార్డులను కూరపాటి నరసింహరాజు, అజయ్‌రాజ్ యాదవ్, చీదరాల చెన్నయ్య, అరుణజ్యోతి, డాక్టర్ డి.చక్రధర్, డాక్టర్ మల్లాది విజయలక్ష్మి, ఎస్.లింగారెడ్డి, డాక్టర్ ముత్తు, బత్తిన నరసింహులుగౌడ్, డాక్టర్ బి.శోభారాణి, పిట్టల అంజయ్య, శివరాణిలకు అందించారు. రచయిత మౌనిక సుంకర, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో ఘనంగా స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి జయంతి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 12, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్‌లో విజయ్ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి 76వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పిజెఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏబ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ళ నాగిరెడ్డి, గూడెపు నాగరాజు, సాదు ప్రతాప్‌రెడ్డి, రాచమల్ల శేఖర్‌గౌడ్, జహంగీర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదిర్శ రాహుల్ సింగ్, పాండు ముదిరాజ్, శ్రీకాంత్, అనిల్, యశ్వంత్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు అభినందనలు




కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితను అభినందిస్తున్న బ్రిగేడియర్ సోమ శంకర్, సిఈఓ మధుకర్ నాయక్,బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా లాస్య నందిత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ కార్యాలయంలో జరిగిన బోర్డు పాలక మండలి సమావేశంలో మొదటి సారిగా హాజరైన సందర్భంగా బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ రామక్రిష్ణలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పిజెఆర్ జయంతి



అల్వాల్, జనవరి 12 ప్రభాతవార్త: అల్వాల్‌లో మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజెఆర్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. వెంకటాపురం కొత్తబస్తీ వద్ద ఉన్న పిజెఆర్ విగ్రహానికి నేతలు కార్యకర్తలు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు చంద్రశేఖర్, అశోక్ రెడ్డి, సంజీవ్ కుమార్, అప్సర్, సిఎల్ యాదగిరి, భాస్కర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, శివ, రాజసింహారెడ్డి, లక్ష్మణ్‌రావు, కవిత తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ నేత ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పిజెఆర్ జయంతి వేడుకలో పాల్గొనడం విశేషం. ఎన్నికలు ముందు ఆయన కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరారు. పిజెఆర్‌కు అనుంగ శిష్యుడిగా పేరు పొందిన ఆయన తన గురువు జయంతి వేడుకలో పాల్గొనడం జరిగింది.

## సైదాబాద్ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు



హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : నగరంలోని సైదాబాద్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్‌నామ ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత నెల 17 న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 14 వరకు జరుగుతాయని దేవాలయ కమిటీ చైర్మన్ ఎం అశోక్, కార్యదర్శి ఎం సృజన్‌కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం కూడారివల్లి ఉత్సవం ఘనంగా జరిగిందని, 14 న ఉదయం 11 గంటలకు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం 7 గంటలకు మాఢవీధులలో కళ్యాణమూర్తుల ఊరేగింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో కమిటీ సహాధ్యక్షులు ఎన్ భాస్కర్, సి చంద్రమౌళి, కార్యదర్శి పి రుద్రదేవ్, కోశాధికారి కె పురుషోత్తందాస్ కృషి ఉందని వారు తెలియజేశారు. పుణ్యఫలాలను ధనుర్మాసం ప్రసాదిస్తుందని అందుకే పవిత్రమాసంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పిలుపు**

సైఫాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య చెప్పారు. వర్గీకరణ పేరుతో ఎస్సీలు కాలాన్ని వృదా చేసుకోరాదని, విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక తదితర రంగాలలో అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం నాడిక్కడ జాతీయ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన పప్పుల జాన్‌ను మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి, నియామకపత్రాన్ని జి.చెన్నయ్య అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడును పటిష్టం చేయాలని ఆయన రాష్ట్ర కార్యవర్గానికి, ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నే శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు తాలూక రాజేష్, నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జాన్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న జి.చెన్నయ్య

## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



విద్యుత్ అధికారులుతో కార్పొరేటర్

అల్వాల్, జనవరి 12 ప్రభాతవార్త: విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని లోతుకుంటలో అధికారులుతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. లో ఓల్టేజి, ఇళ్ళ పైనుంచి వెళుతున్న విద్యుత్ లైన్లుకు సంబంధించిన సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఇ భరత్, లైన్‌మెన్ బిక్షపతి స్థానికులు హారీష్ గౌడ్, శేఖర్ గౌడ్, నవీన్, సంజీవ్ రెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

## పండగ ప్రత్యేకతపై విద్యార్థులకు అవగాహన



వివేకానంద నగర్‌లోని శ్రీసాయి చైతన్య స్కూల్‌లో ఉగాది వేడుకల్లో బహుమతులు అందజేస్తున్న పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనువాస్

యూసుఫ్‌గూడ, జనవరి 12, ప్రభాతవార్త : పాఠశాలలో చదవుతో పాటు పండుగ పర్వదినాల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని శ్రీసాయిచైతన్య టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ ఎమ్ శ్రీనువాస్ అన్నారు. వివేకానందనగర్ లోని పాఠశాలలో సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గంగిరెద్దులతో ఆటపాటలు, భోగిమంటలు, రంగురంగుల ముగ్గులతో అలరించారు.అనంతరం విద్యార్థులకు పండుగ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే శిక్షణకు పంపాలి: అభ్యర్థులు



ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే శిక్షణకు పంపాలని ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరూతూ శుక్రవారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కానిస్టేబుల్స్ కోసం ఎంపికైన పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ 2022 కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కానిస్టేబుల్ పరీక్ష రాసి సెలక్ట్ అయి శిక్షణ కోసం ఎదిరి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్‌కు ఎంపికైన అభ్యర్థులు నగేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, నీరజ్, వినయ్, ఫిరోజ్, విక్రమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 'నేషనల్ యూత్‌డే' సందర్భంగా 3కెవాక్




చిక్కడపల్లి, జనవరి 12 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ (బాగ్‌లింగంపల్లి) ఎన్ఎస్ఎస్.యూనిట్స్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని 'నేషనల్ యూత్‌డే' సందర్భంగా 3కెవాక్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 'మై భారత్ రోడ్డు సేఫ్టీ' అనే థీమ్‌తో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ముఖ్యఅతిథులు పాల్గొన్నారు. అంబేద్కర్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. 3కెరన్ సచివాలయం ప్రాంగణం పరిసరాలలోని అంబేద్కర్ విగ్రహం నుంచి లుంబినీ పార్కు,నెక్లెస్‌రోడ్డు' మీదుగా నినాదాలు చేసుకుంటూ సాగాయి.

## ఫిబ్రవరి 6, 7 తేదీలలో 'జాతీయ నృత్యోత్సవం'

**మంత్రి జూపల్లి పాల్గొనాలని ఆహ్వానం**

సైఫాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌కు చెందిన కళాకృతి నృత్యాలయ వ్యవస్థాపక ప్రిన్సిపల్ ఎం.భారతి సారథ్యంలో ఫిబ్రవరి 6, 7 తేదీలలో రవీంద్రభారతిలో యాదాద్రి నృత్యోత్సవ్ పేరిట 'జాతీయ నృత్యోత్సవం' జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా రావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. 6వ తేదీ సాయంత్రం న్యూఢిల్లీకి చెందిన ప్రతిభా ప్రహ్లాద్ భరతనాట్యం, గీతానారాయణ్ కూచిపూడి, ఒడిషాకు చెందిన మల్కామ్ ఫోక్ డ్యాన్స్ ఒద ప్రదర్శన ఉంటాయని, 7వ తేదీన న్యూ ఢిల్లీకి చెందిన భారతి శివాజీ మోహినీయాట్టం, తమిళనాడుకు చెందిన మాధవపెద్ది మూర్తి బృందం కూచిపూడి నాట్యం, ఒడిషాకు చెందిన సుజాత మహాపాత్రా వంటి ఉద్ధండుల ప్రదర్శనలు ఈ ఉత్సవంలో చోటుచేసుకున్నాయని వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జాతీయ నృత్యోత్సవ నిర్వహణ గురుతర బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్న భారతిని అభినందించారు.

## మణికొండలో పర్యటించిన ఎమ్మెల్యే



మణికొండ మున్సిపాలిటీలోని పందెన్‌వాగును శుద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

నార్సింగి, జనవరి 12 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పందెన్ వాగు పరిసర కాలనీల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ శుక్రవారం పర్యటించారు. గతంలో పందెన్‌వాగులో డ్రైనేజీ కలువడం, చెత్త కుళ్లిపోవడం వలన దూర్వసన వస్తుందని, దీన్ని శుద్ధి చేయాలని వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధుల బృందం ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకున్నారు. వారి విన్నపం మేరకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శుక్రవారం పర్యటించి సమస్యను కళ్లారా చూశారు. పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 10.వద్ద చెక్ డ్యాంన్‌ను నిర్మించి బూల్కాపూర్ నుంచి వస్తున్న నీటిని షేక్‌పేట్ నాలాలోకి మళ్లించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, కమీషనర్ ఫల్గుణ్ కుమార్, ఆల్ కాలనీస్ మాజీ అధ్యక్షులు ధూళిపాళ్ల సీతారాం, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, శైలజ, లక్ష్మీనారాయణ, వసంత్‌రావ్, పద్మారావ్, నవీన్ పాల్గొన్నారు.

## విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉంది

**బుర్రా వెంకటేశం**

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలను మార్చడానికి వారి విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందని విన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు అంతర్జాతీయ దృక్పదం, శాస్త్రీయ అధ్యయన పద్ధతులపై విస్తృత అవగాహణ కల్పించే లక్ష్యంతో ముందుకెళ్లుతున్నామని ఆయన బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. అందులో భాగంగా అమెరికాలోని హార్వర్డ్ కళాశాల, ఓ.యూతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రొగ్రాం ఫర్ సైంటిఫికల్ ఇన్స్పైర్డ్ లీడర్ షిప్ పేరుతో చేపట్టిన కార్యక్రమం ముగింపు సమావేశానికి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ హార్వర్డ్ లాంటి అత్యున్నత విద్యాసంస్థల అధ్యాపకులు ఇక్కడికి వచ్చి భోదించిడం ద్వార విద్యార్థులకు విస్తృత అవగాహణ ఏర్పడుతుందన్నారు. ఈ మేరకు హార్వర్డ్ ,ఓ.యూ అధ్యాపకులతో కూడిన బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. దీంతో సీఎం వారిని అభినందించారు.ఇలాంటి కార్యక్రమానికి ఆధిత్యమిచ్చేందుకు ఓ.యూకు అవకాశం రావడం సంతోషంగా ఉందని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎ.దేవసేన, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ,ఓ.యూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి.మల్లేశం, ప్రొ.మంగు, డా.చలమల వెంకటేశ్వర్లు, డా.అజిమున్నీసా, డొ.కొండా నాగేశ్వర్ రావు, పి.మధన్ మోహన్, మంగారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులు అయిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**పట్టభద్రుల జేసీసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగరావు**

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 12, ప్రభాతవార్త: నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలోనే వస్తున్నాయని ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పట్టభద్రుల జేసీసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగారావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో సంబంధిత ఎమ్మార్వో ఆఫీస్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తప్పకుండా తిరిగి వారు కూడా నమోదు చేసుకోవాల్సిందేనని అన్నారు. పాత ఓటు హక్కు వున్నవారు, 2020 నవంబర్ లోపు డిగ్రీ అయిపోయిన వారు బిటెక్ పూర్తి అయిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీకి అర్హతకి సంబంధించిన వివిధ పట్టాలు పొందిన వారు ఓటు హక్కుని నమోదు చేసుకొని అమూల్యమైన మీ ఓటును సరైన నాయకుడిని ఎన్నుకునే సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఓటు నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 6వతేదీకి ముగుస్తుందని అన్నారు.



ఫంక్షన్ విల్లాలో జరిగిన నిజాం అసఫ్ జాహీ రాజవంశం ఆస్తులపై నిర్వహించిన సమావేశానికి హాజరైన నిజాం అసఫ్ జాహీ, మాజీ డీజీపీలు స్వర్ణజిత్‌సేన్, దినేష్‌రెడ్డిలు

## ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహిళలను పలుకరించి చిన్నారులకు కుర్‌కురే ప్యాకెట్లు ఇస్తున్న సబితారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో తాను ఏర్పాటు చేయించిన పార్కులను, క్రీడా మైదానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసి అభివృద్ధి చేయించిన అర్బన్ ఫారెస్ట్‌ను ఆమె సందర్శించి పార్కు స్థితిగతులు, వాకింగ్ ట్రాక్‌ను ఆమె పరిశీలించారు. పార్కుకు వచ్చి చక్కని వాతావరణాన్ని ఆస్వాదిస్తున్న మహిళలను, చిన్నారులను ఆమె పలుకరించారు. ఈ సందర్భంగా వారు పార్కు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసి సబితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న శివారు పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కోసం పార్కులు, క్రీడా మైదానాలు ఉండాలనే ఉద్దేశ్యంతో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏర్పాటు చేయించానని వెల్లడించారు. ముమ్ముందు మరిన్ని పార్కులు ఏర్పాటు చేయిస్తానని సబితారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, కౌన్సిలర్ షంషుద్దీన్, బిఆర్‌ఎస్ నాయకుడు యూసుఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అండాళ్ నిలయంలో నీరాటోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి, రూపాదేవి తదితరులు

**మలక్‌పేట, జనవరి 12 ప్రభాతవార్త :** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మూసారాంబాగ్‌లోని శ్రీ అండాళ్ నిలయంలో స్వామివారికి, ఆండాళ్ తల్లికి ఘనంగా నీరాటోత్సవం, అనంతరం 108వెండి గంగాళములతో అక్కార వడిశల్ విశేష ప్రసాద నివేదన, వితరణ నిర్వహిస్తున్నానమని నిర్వాహకురాలు లక్ష్మీదేవి, రూపాదేవిలు కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యమాలను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా 14వ తేదీ ఆదివారం బోగిపండుగ, ఉదయం 10.30గంటలకు గోదాకళ్యాణం ప్రారంభం, సాయంత్రం తిరుప్పావై ఫలశృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం కందాడై పెరుమాళ్లచార్య స్వామివారి తిరుప్పావై ప్రవచన కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు

**హయత్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... చదువు, విజ్ఞానం, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మికతలో ప్రపంచ దేశాలకు గొప్ప స్ఫూర్తిని రగిలించిన జ్ఞానిగా వివేకానందుడిని కొనియాడారు. విద్యార్థులు దేశభక్తిని, జీవన నైపుణ్యాలను పెంచుకుని ఉన్నత స్థానాలకు చేరి జ్ఞానాన్ని సమాజానికి పంచాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డా.జాహేదాబేగం, విద్యాసాగర్, సురేష్, సుబ్రమణ్యం, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేయకుండా చూసుకోవాలి



జిహెచ్ఎంసి సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త:** జివిపి (గ్యార్బేజ్ వాల్యూనేబుల్ పాయింట్స్) ఎలిమినేషన్ విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ సాయిజెన్ శాంతిశేఖర్ ఆధ్వర్యంలో వార్డు కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ప్రధానంగా రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి రోడ్లపై చెత్త వేయకుండా స్వచ్ఛ ఆటోలకు వేసే విధంగా చూడాలని, రోడ్లపై ఎక్కడ రోడ్లపై చెత్త లేకుండా చూడాలని కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, జవాన్, ఎస్ ఎఫ్ఎలు, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిజెఆర్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళులు



పిజెఆర్ చిత్రపటానికి నివాలులర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, జనవరి 12 ప్రభాతవార్త:** దివంగత మాజీ మంత్రి, సిఎల్పి నాయకుడు పి.జనార్ధన్‌రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పిజెఆర్ ఎంతో కృషి చేసారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అభినందనీయం



జ్ఞాపికలను అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా

**హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:**పర్యావరణ పరిరక్షణకోసం కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ పాత్రతోపాటు వివిధ సామాజిక సంఘాలు, అందులో ఉన్న సేవకులు కలిసి పని చేస్తే 100 శాతం ఆచరణలో పెట్టవచ్చని అన్నారు. జై గణేష్ భక్త సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బి. విజయరంగా, నార్సింగ్ జనరల్ సెక్రెటరీ కి శుక్రవారం ఆయన మెమొంటోలను అందజేశారు. అదేవిధంగా సంస్థ నూతన సంవత్సరం క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అన్ని పండగలకు ముఖ్యంగా శ్రీ వినాయక చవితి పండుగకు మట్టి వినాయకుడిని పూజిస్తూ ప్లాస్టిక్ నివారించడానికి ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్ చంద్ర, న్యూ మారుతి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల కృష్ణమూర్తి గౌడ్, కార్యవర్గ సభ్యులు తిరుమల్‌రెడ్డి, శ్రీ గణేష్ భక్తి సమితి సలహాదారు కిషన్, సంతోష్ పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతల వితరణ

**హయత్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ నిరంతరంగా కొనసాగుతూనే ఉంది. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టి అన్నారం గ్రామపరిధిలోని తెలంగాణ హౌజింగ్‌బోర్డు కాలనీలో కౌన్సిలర్ మద్ది శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ రాముడి అక్షింతల వితర ణ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ శ్రీరామ స్మరణలో మారుమ్రోగింది.

## ఆదర్శప్రాయుడు వివేకానందుడు : చిలుక



వివేకానంద స్వామీకి నివాళులర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జయంతి ఉత్సవంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానంద జీవిత చరిత్ర ఆయన సాధించిన విజయాలు యువతకు వారి ఇచ్చిన స్ఫూర్తి సందేశాలను తెలియజేశారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలేటి కిరణ్, రాజు నాయక్, కిషోర్, సూర్యపాల్, శ్రీశైలం, భాస్కర్ నాయక్, ఖలిద్, ప్రేమ్, హరినాయక్, రవి, శీను(ఢల్లీ), నగేష్, రాము,శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాల నిరుద్యోగ యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**కుషాయిగూడ, జనవరి 12 ప్రభాతవార్త :** బీసీ వర్గాల నిరుద్యోగ యువత కోసం ప్లేస్‌మెంట్ ఓరియెంటెడ్ ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని బీసీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోల్ కెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెట్ అధికారి గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. చర్లపల్లిలోని కేంద్ర ప్రభుత్వసంస్థ అయిన సిమెంట్‌లో వెనుకబడిన వర్గాల నిరుద్యోగకు ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఆరు నెలల పాటు మిషన్ ఆపరేటర్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్‌లలో ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. 18 సంవత్సరాలనుండి 32 సంవత్సరాల మధ్య గల నిరుద్యోగయువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పొందే 6 నెలల కాలంలో ఉచిత హాస్టల్ భోజన వసతి కూడా కల్పించబడుతుందన్నారు. శిక్షణ అనంతరం వివిధ సంస్థల్లో ఉద్యోగ ప్లేస్‌మెంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి ఆపైన చదువుకున్న వారు అర్హులని, కేంద్ర ప్రభుత్వ సంస్థ చేపడుతున్న బృహత్కర ఉచిత శిక్షణ కార్యక్రమం నిరుద్యోగులకు ఎంతో దోహదపడుతుందన్నారు.

## హోటళ్ళ తనిఖీతో గ్యాస్ అక్రమాలకు చెక్ : మాచన రఘునందన్



గ్యాస్ సిలిండర్ల సరఫరాదారులను పత్రాలను పరిశీలిస్తున్న రఘునందన్

**సైదాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** హోటళ్లలో వాణిజ్య వినియోగ సిలిండర్లనే వాడాలని, గృహ వినియోగ గ్యాస్ బండలను వాడవద్దని పౌర సరఫరా ల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సాగర్ రోడ్డులో హోటళ్లకు సరఫరా అవుతున్న గ్యాస్ బండలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను బుక్ చేసిన వాళ్ళకు సకాలంలో అవి చేరటం లేదని, హోటళ్లలో మాత్రం ఎక్కడ చూసినా..ఇళ్లలో వాడే గ్యాస్ బండలే కనపడుతున్నాయి అని కొందరు ఫిర్యాదు చేస్తున్న దరిమిలా.. ఆయా హోటళ్లలో ఏ యే సిలిండర్లు వాడుతున్నారని తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. గృహ వినియోగ సిలిండర్లు వెయ్యి రూపాయలలోపే లభిస్తున్నాయి కాబట్టి హోటళ్ల యాజమాన్యాలు ఎక్కువ మొత్తం చెల్లించి వాడుతున్నారని ఆక్షేపించారు. అందువల్లే అధిక సంఖ్యలో గ్యాస్ సిలిండర్లను నల్ల బజారుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ అవకతవకలు, అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఆయా ఏజెన్సీల్లో ఎన్ని గ్యాస్ కనెక్షన్లున్నాయి అన్న కోణంలో కూడా విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

## బడంగ్‌పేట్ లార్డ్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**సరూర్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భోగి మంటలు వేసి పాలు పొంగించి పండుగ ప్రాశస్త్యాన్ని చాటారు. అదే విధంగా సంక్రాంతి రంగవల్లులు, కోలాటాలు, నృత్యాలు, పశువుల అలంకరణ, ఎడ్ల బండి ఊరేగింపు తదితర ప్రదర్శనలతో పండుగ ప్రత్యేకతను చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంఛార్జి రేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకుడు అందరికీ ఆదర్శప్రాయుడు

**హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విహెచ్ పి అధ్వర్యంలో శుక్రవారం సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లో వివేకానంద విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాన్ని పరిచయం చేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగ రెడ్డి జిల్లా అధికార ప్రతినిది బెంగరబోయిన సురేష్, రామరావు, బిజెపి, విహెచ్ పి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలు



స్వామి వివేకానందుడి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తూళ్ల వీరేందర్‌గౌడ్



నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్,జనవరి 12 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లో స్వామి వివేకానంద యువక్ సంఘ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీల నేతలు పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత తూళ్ల వీరేందర్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, దూదిమెట్ల బాలరాజుయాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు ముక్కాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి తుమ్మల పరమేష్, వ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్, ఉమేష్‌షింగ్, కటకం సంజయ్, ముఖ్య సలహాదారులు ముక్కాల రామకృష్ణ, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, రాజు, చిలెవేరు సత్యనారాయణ, దుండగుల స్వామి, ఆలే నరేంద్ర, శరత్‌బాబు, లక్ష్మణ , ఇంద్రా రమేష్, ప్రకాష్, నరేష్, అఖిల్, మహేష్, బోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో...** ఉప్పల్ చాకలీ బస్తీలోని స్వామి వివేకానంద కమ్యూనిటిహాల్ వద్ద వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ కమిటి నేతలు నాగుల సురేష్ నేత, బి.నవీన్‌గౌడ్, రాజేష్, పి.రాకేష్, ఎం.రాజు, మధు, శ్రీనివాస్, సాయికుమార్, రవీందర్, నాగుల గణేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, సీనియర్ నేతలు మేకల హనుమంతరెడ్డి, ముఖ్యం శ్రీనివాస్, కోల రవికుమార్‌గౌడ్, గజ్జల సత్యరాజ్‌గౌడ్, అన్య బాలకృష్ణ, నిరంజన్‌చారి తదితరులు పాల్గొని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అదేవిధంగా రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సుప్రయూత్ వింగ్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.

## వివేకానంద జయంతి సందర్భంగా ఏక్తా ర్యాలీ



వివేకానంద స్వామి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**హైదరాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్లోని హనుమాన్ దేవాలయంనుండి వివేకానందనగర్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వరకు సైకిల్ ఏక్తా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకి ఆదర్శమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత సమసమాజ స్థాపనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుట్ల సురేష్, ఆర్ఎస్ఎస్ పెద్దలు నరసింహారావు, మహేష్, వసుధైక ఫౌండేషన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, సత్యనారాయణ, శ్రవణ్‌గౌడ్, శ్రీనివాస్‌చారి, వివేక్, సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్కా స్కూల్ వార్షికోత్సవం

**సరూర్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ అర్కా ఇంటర్నేషనల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఛైర్మన్ ఏనుగు తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో అద్వయ భారత్ పేరిట నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎంవి భూపాల్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అయితే వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సరోజ బాల ఠాకూర్,పాఠశాల డైరెక్టర్ అర్చన, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో స్వామి వివేకానంద జయంతి



జయంతిలో పాల్గొన్న బొక్క నర్సింహారెడ్డి, శంకర్‌రెడ్డి, దశరథలు



వివేకానంద జయంతిలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ చౌరస్తాలో బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన కొలన్ శంకర్‌రెడ్డి, స్థానిక మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథలు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు కోదూరు సోమేశ్వర్, గాజుల మధు, సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, యాదగిరి యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**లలితానగర్‌చౌరస్తాలో...** జిల్లెలగూడ వివేకానంద చౌరస్తా (లలితానగర్‌చౌరస్తా)లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్, ఎనుగుల అనితా యాదవ్‌ల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి పలువురు కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర నాయకుడు దీప్‌లాల్ చౌహాన్, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, బొక్క రాజేందర్‌రెడ్డి, బైగళ్ళ బాలమణి, సిద్దాల లావణ్య బీరప్ప, కొండ్రు గౌరీ శంకర్, ధనలక్ష్మి రాజ్‌కుమార్, జ్యోతి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



ప్రజాసమస్యలపై డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజిగిరి, జనవరి 12 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరిడివిజన్ పరిధిలోని కృపానంద్, ఆర్‌కెనగర్ ఇండోర్ స్టేడియం, విష్ణుపురికాలనీ, ఎస్పీ నగర్, పలు కాలనీలలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ ప్రారంభోత్సవం, రైల్వే సమస్య, సిసి రోడ్లు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ త్వరలోనే స్థానికులు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింగరావు, శ్రీకాంత్, సతీష్, బంటి, రవిందే, నవీన్, మూర్తి, ఉపేందర్, శ్రీధర్‌గౌడ్, వసంత, కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**కోర్టులో స్టే తీసుకువస్తా : మర్రి...** గౌతమ్‌నగర్ డివిజన్‌లోని ఐ.ఎస్.నగర్ కాలనీలోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన స్థలమని ఇటీవల స్థానికుల ఇళ్లకు తాళం వేసిన విషయానికి ఆందోళన చెందుతున్న ఐ.ఎస్. నగర్ పేద ప్రజల తరఫున పోరాడుతూ కోర్టులో స్టే తీసుకువస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రాముయాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**అజ్మీర్ దర్గా చాదర్‌కు ప్రార్థనలు...** మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అజ్మీర్ దర్గా చాదర్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు నిజాముద్దీన్ షా ఖాద్రి, షాహీముద్దిన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయాంజాల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి



వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బచ్చిగళ్లరమేష్ తదితరులు

**తుర్కయంజల్, జనవరి 12 ప్రభాతవార్త:** తుర్కయంజల్ మునిసిపాలిటీ భారతీయ జనతా పార్టీ అద్వర్యంలో వేదాంత, తత్వ శాస్త్ర ప్రవీణుడు, ప్రాచీన సనాతన హిందూత్వం యొక్క వైశిష్ట్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి ఎస్సిమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ళ రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్రు పురుషోత్తం, పలుస శ్రవణ్‌కుమార్, తూళ్ళ వసంత, సామ అల్వాల్‌రెడ్డి, నాయిని సంజీవరెడ్డి, మైలారం బాబు, దాసుగారి వెంకటేష్, మెతరి యాదగిరి, వడ్డేపల్లి అజయ్‌గౌడ్, మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడికి ఘన నివాళులు



వివేకానందుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నల్ల రఘుమారెడ్డి



వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు అరుణ, శ్వేత మధుకర్‌రెడ్డి, వీరేందర్‌బాబు తదితరులు

**సైదాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చంపాపేటలోని ఆయన విగ్రహానికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలన్నారు. స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 1984లో జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు ముడుపు రాజిరెడ్డి,సుంకోజు కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, వింజమూరి రాఘవాచారి, చీర శ్రీనివాస్, రవి ముదిరాజ్ కాలనీ అధ్యక్షుడు రమేష్, బలరాంరెడ్డి, ఆనంద్, రామచంద్రరావు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి : కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జనవరి 12 ప్రభాతవార్త:** యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని మూసారాంబాగ్‌డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బిజెవైఎం ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని సలీంనగర్‌లోని భాగ్యనగర్ జిల్లా కార్యాలయంవద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు నిత్య మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, సండడి సురేందర్‌రెడ్డి, గౌర దేవేందర్, రంజిత్, ప్రవీణ్‌యాదవ్, కొండారెడ్డి, ఉదయ్‌పరుశురాం, సంతోష్, కొంగర ప్రవీణ్, వెంకటేష్, భారత్, దినేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.